TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-107 | పేజీలు:-4 | గురువారం 26-03-2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD | HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM




## గ్యాస్ సంక్షోభానికి చెక్... ఎల్పీజీకి బదులు పీఎన్జీ!

- సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- ప్రతి ఇంటికీ పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్ అందించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలి
- గ్యాస్ సంక్షోభాన్ని విద్యుత్ రంగానికి ఒక అవకాశంగా మలుచుకోవాలి
- ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్ల వంటి వాటి వాడకాన్ని ప్రజల్లో ప్రోత్సహించాలి
- రాష్ట్రంలో పీఎన్జీ విస్తరణకు 2.34 లక్షల కనెక్షన్లు అందుబాటులో ఉన్నప్పటికీ కేవలం 60 వేల మంది మాత్రమే వినియోగించుకుంటున్నారు

# ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు

### పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యం




- ఏపీపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు.. ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలో పవన్
- రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో, లక్ష మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం
- ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది
- దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన జరిగింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రాజయ్యపేటలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో, లక్ష మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టును మనస్ఫూర్తిగా మిగతా..2లో

## పశ్చిమాసియా సంక్షోభంతో భారత్‌కు ఊహించని సవాళ్లు ఎదురయ్యాయి

### ఇంధన సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు



- వ్యూహాత్మక చర్యలతో పెరిగిన ఇంధన భద్రత
- పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి
- ప్రవాస భారతీయుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం

ఢిల్లీ: పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా భారత్ ఊహించని సవాళ్లను ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం లోక్‌సభలో వెల్లడించారు. ఈ యుద్ధం గల్ఫ్ దేశాల్లోని భారతీయులపై, దేశ వాణిజ్యంపై, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు వారాలుగా కొనసాగుతున్న ఈ సంక్షోభంపై విదేశాంగ మంత్రి జైశంకర్, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇప్పటికే సభకు వివరించారని మిగతా..2లో

## హర్మూజ్ మీదుగా వెళ్లే నౌకలపై టోల్ ఛార్జీ... స్పందించిన భారత్‌లోని ఇరాన్ ఎంబసీ




ఫీజులకు సంబంధించి తమ అధికారులు ఎవరూ ఎటువంటి ప్రకటన చేయలేదు

కొందరు వ్యక్తులు చెప్పిన వ్యక్తిగత అభిప్రాయాన్ని ఇరాన్‌కు ఆపాదించారు

# హైదరాబాద్ ను మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నాం

### ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలన్నింటినీ వెలుపలికి తరలిస్తాం

- ★ పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతాం
- ★ ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే లక్ష్యంగా అండర్‌పాస్‌లు, సర్ఫేస్ రోడ్లు మరియు భారీ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శ్రీకారం
- ★ శాసనమండలిలో అభివృద్ధిపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగరాన్ని మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నట్లు వెల్లడించారు
- ★ కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వమే రూ.15 వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకుంది



హైదరాబాద్: పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. శాసనమండలిలో అభివృద్ధిపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగరాన్ని మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నట్లు వెల్లడించారు. క్యూర్, ప్యూర్, రేర్ విభాగాలుగా ఈ ప్రణాళిక సాగనుంది. మిగతా..2లో




## అసెంబ్లీలో 'బియ్యం' రాజకీయం: ఎగుమతులపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు.. దీటుగా బదులిచ్చిన మంత్రి ఉత్తమ్!

- వేల కోట్ల బ్యాంక్ ఫ్రాడ్, బంగారం స్మగ్లింగ్ వంటి సీబీఐ, ఈడీ కేసుల్లో నిందితుడిగా ఉన్న ప్రేమ్ చంద్ గార్గ్ అనే వ్యక్తిని ప్రభుత్వానికి అడ్వైజర్‌గా ఎలా నియమించుకుంటారని ఆయన ఘాటుగా ప్రశ్న
- ప్రభుత్వం చెబుతున్న పది లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి లక్ష్యం కేవలం 22,750 టన్నుల వద్దే ఎందుకు ఆగిపోయిందని నిలదీశారు

## ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా ఇస్తున్నారు

### హరీశ్ రావు ఆగ్రహం



- గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చింది
- ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారు
- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఒక్క సీజన్‌కే ఇస్తున్నారు మిగతా..2లో

## ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటానే రూ. 4,571 కోట్లు ఉంది

- అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పిన మల్లు భట్టి విక్రమార్క
- గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన మూడు డీఏ బకాయిలను తమ ప్రభుత్వం త్వరలోనే క్లియర్
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ. 40 వేల కోట్లకు పైగా బిల్లులను పెండింగ్‌లో పెట్టింది
- రిటైర్మెంట్ ప్రయోజనాలను కూడా గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, వాటిని కూడా త్వరలోనే చెల్లిస్తాం



హైదరాబాద్: తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డీఏ బకాయిల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు స్పష్టతనిచ్చింది. అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మిగతా..2లో

## అదే జరిగితే సీమైన్స్ పెడతాం: అమెరికాకు ఇరాన్ గట్టి వార్నింగ్

అగ్రరాజ్యం భూతల దాడులకు దిగే అవకాశముంది




ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనంలోకి తీసుకోచ్చనే ప్రచారం సాగుతోంది

ఇరాన్ తీరం లేదా ద్వీపాలపై దాడి చేస్తే పర్షియన్ గల్ఫ్ అంతటా సీమైన్స్ పరుస్తాం

## ఆ 30 నిమిషాల జూమ్ కాల్ ఏపీ తలరాతనే మార్చేసింది: నారా లోకేశ్



- ఈ భూమిపూజ కేవలం ఒక పరిశ్రమకు శంకుస్థాపన కాదు
- ఆంధ్రప్రదేశ్ పై, భారతదేశంపై ఉన్న నమ్మకానికి నిదర్శనం
- "2019 జనవరిలో దావోస్‌లో ఆదిత్య మిట్టల్‌ను కలవడానికి ప్రయత్నించాను
- "తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రోజు కూడా వృథా చేయకుండా వేగంగా పనులు ప్రారంభించాం మిగతా..2లో

## విజయమ్మ లేఖ నిజం.. దమ్ముంటే జగనే సమాధానం చెప్పాలి

### దమ్ముంటే ఆ లేఖపై జగనే నేరుగా మాట్లాడాలి

- ఆస్తుల కోసం కాదు.. న్యాయం కోసమే పోరాటం
- విజయమ్మ లేఖ వాస్తవం.. దమ్ముంటే కాదనమనండి
- దమ్ముంటే జగనే మాట్లాడాలి




అమరావతి: తమ కుటుంబ ఆస్తుల వివాదంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. తన సోదరుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. వివేకానంద రెడ్డి హత్య కేసును పక్కదారి మిగతా..2లో

## ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నాం డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన




5 రోజుల పాటు యుద్ధాన్ని నిలిపివేస్తున్నాం

రెండు రోజులుగా ఇరాన్‌తో జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయి

## హర్మూజ్ మీదుగా వెళ్లే నౌకలపై టోల్ ఛార్జీ...
# స్పందించిన భారత్‌లోని ఇరాన్ ఎంబసీ

ఢిల్లీ: హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే నౌకల నుంచి 2 మిలియన్ డాలర్ల చొప్పున టోల్ ఫీజు విధించనున్నట్లు వస్తున్న వార్తలపై భారతదేశంలోని ఇరాన్ ఎంబసీ స్పందించింది. ఈ ప్రచారాన్ని ఇరాన్ దౌత్య కార్యాలయం ఖండించింది. ఫీజులకు సంబంధించి తమ అధికారులు ఎవరూ ఎటువంటి ప్రకటన చేయలేదని స్పష్టం చేసింది. కొందరు వ్యక్తులు చెప్పిన వ్యక్తిగత అభిప్రాయాన్ని ఇరాన్‌కు ఆపాదించారని తెలిపింది. ఈ మేరకు భారతదేశంలోని ఇరాన్ రాయబార కార్యాలయం 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. కొంతమంది చెప్పిన వ్యక్తిగత అభిప్రాయాలతో తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఇలాంటి నిరాధారమైన వార్తలను ఎవరూ విశ్వసించవద్దని పేర్కొంది. వ్యక్తిగత అభిప్రాయాలతో ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌కు సంబంధం లేదని తెలిపింది. హర్మూజ్ మీదుగా వెళ్లే నౌకల నుంచి 2 మిలియన్ డాలర్ల చొప్పున టోల్ ఫీజు వసూలు చేయనున్నట్లు ఇరాన్ పార్లమెంట్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యుడు అలాయుద్దీన్ బరూజెర్దిని ప్రకటించారని స్థానిక మీడియాలో వార్తలు వచ్చాయి. యుద్ధం కారణంగా ఖర్చులు పెరగడంతో ఈ ఛార్జీలు వసూలు చేయాల్సి వస్తోందని తెలిపింది.

## అదే జరిగితే సీమైన్స్ పెడతాం: అమెరికాకు ఇరాన్ గట్టి వార్నింగ్

ఢిల్లీ: అమెరికాకు ఇరాన్ మరోసారి గట్టి వార్నింగ్ ఇచ్చింది. అగ్రరాజ్యం భూతల దాడులకు దిగే అవకాశముందని, ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనంలోకి తీసుకోచ్చనే ప్రచారం సాగుతోంది. ఈ ప్రచారంపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్ తీరం లేదా ద్వీపాలపై దాడి చేస్తే పర్షియన్ గల్ఫ్ అంతటా సీమైన్స్ పరుస్తామని ఇరాన్ డిఫెన్స్ కౌన్సిల్ హెచ్చరించింది. దీనితో గల్ఫ్ షిప్పింగ్ మార్గాలు, కమ్యూనికేషన్ లైన్లకు తీవ్ర అంతరాయం కలగవచ్చని రాయిటర్స్ కథనం పేర్కొంది. తమ తీరం నుంచే పర్షియన్ గల్ఫ్ ప్రాంత జలాల్లోకి సీమైన్స్ ప్రవేశపెట్టగలమని ఇరాన్ హెచ్చరించింది. దీనితో సుదీర్ఘకాలం గల్ఫ్ ప్రాంతమంతటా హర్మూజ్ జలసంధిలో నెలకొన్న పరిస్థితి ఉంటుందని పేర్కొంది. 1980లలో స్వల్ప సంఖ్యలో పరిచిన సీమైన్స్‌ను తొలగించడానికి 100 మైన్ స్వీపర్లు ప్రయత్నించి విఫలమైన విషయం మరిచిపోకూడదని ఇరాన్ గుర్తు చేసింది. ఇరాన్ చమురు ఎగుమతులకు ఖర్గ్ ప్రాంతం ఎంతో కీలకం. ఈ నేపథ్యంలో ఖర్గ్‌ను ఆక్రమిస్తే ఇరాన్‌పై ఒత్తిడి తేవచ్చని అమెరికా భావిస్తోందని తెలుస్తోంది. ఇప్పటికే 4,500 మంది సెయిలర్లు, మెరైన్లను అమెరికా మోహరించింది. హెలికాప్టర్లు, ఎఫ్-35 ఫైటర్ జెట్స్, సాయుధ ల్యాండింగ్ వెహికిల్స్‌తో కూడిన బెటాలియన్‌ను కూడా పంపించింది.

## ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నాం
## డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌పై యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నామని ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. 5 రోజుల పాటు యుద్ధాన్ని నిలిపివేస్తున్నామని వెల్లడించారు. ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు ఆపేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజులుగా ఇరాన్‌తో జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయని పేర్కొన్నారు. "గత రెండు రోజులుగా అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు సానుకూలంగా జరిగాయని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఇరుదేశాల మధ్య జరిగిన చర్చల నేపథ్యంలో ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై అన్ని రకాల సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని ఆదేశించాను" అని ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో తాము శాంతికోసం కృషి చేస్తామని ట్రంప్ తెలిపారు. మరోవారం రోజుల పాటు చర్చలు జరిగే అవకాశం ఉందని అన్నారు. చర్చల ఫలితంపై ఆధారపడి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు.

## ఆ 30 నిమిషాల జూమ్ కాల్
## ఏపీ తలరాతనే మార్చేసింది: నారా లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, ఈ ప్రాజెక్టును సాధించడం వెనుక ఉన్న సుదీర్ఘ ప్రయాణాన్ని, పట్టుదలను వివరిస్తూ భావోద్వేగ ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు హెచ్.డి. కుమారస్వామి, శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, ఈ భూమిపూజ కేవలం ఒక పరిశ్రమకు శంకుస్థాపన కాదని, ఇది ఆంధ్రప్రదేశ్ పై, భారతదేశంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న తన ప్రయత్నాలను లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "2019 జనవరిలో దావోస్‌లో ఆదిత్య మిట్టల్‌ను కలవడానికి ప్రయత్నించాను. కానీ ఆయన నాకు సమయం ఇవ్వలేదు. అయినా పట్టువదలలేదు. టాటా గ్రూప్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన్ను కలిసి, ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెట్టుబడి పెట్టకూడదని అడిగాను. అప్పటికే తాము ఇతర రాష్ట్రాలను పరిశీలిస్తున్నామని ఆయన వినయంగానే అయినా నిక్కచ్చిగా చెప్పారు. అయినా నేను పట్టుదలతో, ఒకవేళ మీ ప్రాజెక్టు అక్కడ కార్యరూపం దాల్చకపోతే, ఆంధ్రప్రదేశ్ మీకోసం సిద్ధంగా ఉంటుందని చెప్పాను. అది కేవలం ఆత్మవిశ్వాసం కాదు, మాకున్న దృఢ సంకల్పం" అని లోకేశ్ వివరించారు. సంవత్సరాలు గడిచాయని, 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అద్భుత విజయాన్ని అందించి, మరోసారి సేవ చేసే అవకాశం కల్పించారని లోకేశ్ తెలిపారు. "తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రోజు కూడా వృథా చేయకుండా వేగంగా పనులు ప్రారంభించాం. 2024 సెప్టెంబర్ 22, ఆదివారం రాత్రి 8:30 గంటలకు ఆదిత్య మిట్టల్‌తో నేను చేసిన 30 నిమిషాల జూమ్ కాల్, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును శాశ్వతంగా మార్చివేసిందని నేను నమ్ముతున్నాను. ఆ కాల్ ఫలితంగానే, భారత దేశ చరిత్రలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ పెట్టుబడులలో ఒకదాన్ని మనం సాధించగలిగాం. ఇదే వ్యాపార సౌలభ్యం అంటే.. ఇదే నూతన ఆంధ్రప్రదేశ్" అని లోకేశ్ గర్వంగా ప్రకటించారు. తన పాదయాత్ర అనుభవాన్ని పంచుకుంటూ, "2023లో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేశాను. గంగాధర నెల్లూరులో మోహన అనే రోడ్డు పక్కన బజ్జీలు అమ్ముకునే మహిళను కలిశాను. ఆమె గత 30 ఏళ్లుగా అక్కడే బజ్జీలు అమ్ముతూ, భర్తను మద్యానికి కోల్పోయినా, సంపాదించిన ప్రతి రూపాయిని కూడబెట్టి ఇద్దరు పిల్లలను చదివించింది. 'మీకు నేనేం చేయాలి?' అని అడిగితే, 'నాకు సంక్షేమ పథకాలు వద్దు, నా పిల్లలకు ఉద్యోగాలు కల్పించండి, చాలు' అని ఆమె చెప్పిన మాట నా ప్రయాణమంతా నన్ను వెంటాడింది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని మేం ఇచ్చిన హామీకి ఆ తల్లే స్ఫూర్తి" అని లోకేశ్ భావోద్వేగంగా చెప్పారు. ఈ భూమిపూజ కార్యక్రమం తనకు చాలా ప్రత్యేకమని, ఆంధ్రప్రదేశ్ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోగలుగుతున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. "కఠోర శ్రమ, పట్టుదల, నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పుడు మనం ఇప్పటికే స్థిరపడిన రాష్ట్రాలతో పోటీ పడుతూ, దేశంలోనే నంబర్ వన్ పెట్టుబడుల గమ్యస్థానంగా మారాం. ప్రపంచ స్థాయి కార్పొరేట్లను ఆకర్షించి, రికార్డు సమయంలో భూములు అప్పగించి, ప్రాజెక్టులు ప్రారంభించే మా సామర్థ్యానికి ఈ భూమిపూజే నిదర్శనం. అత్యాధునిక టెక్నాలజీ, హై-గ్రేడ్ స్టీల్ ఉత్పత్తిలో ప్రత్యేకత కలిగిన ఈ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి వస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఒకటి" అని లోకేశ్ తన ప్రసంగాన్ని ముగించారు.

## ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా ఇస్తున్నారు
## హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్: ఏవైనా ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన శాసనసభలో మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని అన్నారు. ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఒక్క సీజన్‌కే ఇస్తున్నారని ఆరోపించారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత రెండు బడ్జెట్‌లలో పెట్టిన పంటల బీమా ఈ బడ్జెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బడ్జెట్‌లలో పెట్టారని గుర్తు చేశారు. కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్‌ను త్వరలో ప్రారంభిస్తామని చెప్పి గత బడ్జెట్‌లో చెప్పి ఈసారి ఆ ప్రస్తావన కూడా తేలేదని విమర్శించారు.

## అసెంబ్లీలో 'బియ్యం' రాజకీయం: ఎగుమతులపై
## హరీశ్ రావు సంచలన ఆరోపణలు..
## దీటుగా బదులిచ్చిన మంత్రి ఉత్తమ్!

హైదరాబాద్: రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందంటూ తెలంగాణ అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ఆరోపణలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వేల కోట్ల బ్యాంక్ ఫ్రాడ్, బంగారం స్మగ్లింగ్ వంటి సీబీఐ, ఈడీ కేసుల్లో నిందితుడిగా ఉన్న ప్రేమ్ చంద్ గార్గ్ అనే వ్యక్తిని ప్రభుత్వానికి అడ్వైజర్‌గా ఎలా నియమించుకుంటారని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై తక్షణమే 'హౌస్ కమిటీ' వేయాలని డిమాండ్ చేసిన హరీశ్ రావు... ప్రభుత్వం చెబుతున్న పది లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి లక్ష్యం కేవలం 22,750 టన్నుల వద్దే ఎందుకు ఆగిపోయిందని నిలదీశారు. ఏడాది కాలంగా సుమారు 7,500 టన్నుల బియ్యం కాకినాడ పోర్టులో నిలిచిపోయి పురుగులు పడుతున్నాయని, వాటాల బేరసారాలు కుదరకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆయన ఆరోపించారు. ఒకవేళ ప్రభుత్వం పారదర్శకంగా ఉంటే తాము చేసే ఆరోపణలపై విచారణకు సిద్ధపడాలని సవాల్ విసిరారు. హరీశ్ రావు చేసిన ఈ ఆరోపణలను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తిప్పికొట్టారు. ఇవన్నీ కేవలం నిరాధారమైన ఆరోపణలని, ప్రతిపక్ష నేతలు సిఫార్సు చేసిన వారికి పదవులు దక్కలేదనే అక్కసుతోనే సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. హరీశ్ రావు ప్రస్తావించిన ప్రేమ్ చంద్ గార్గ్‌కు ఫిలిప్పీన్స్ బియ్యం ఎగుమతులకు ఎటువంటి సంబంధం లేదని, ఇది పూర్తిగా తెలంగాణ, ఫిలిప్పీన్స్ ప్రభుత్వాల మధ్య జరిగిన అధికారిక ఒప్పందమని స్పష్టం చేశారు. ఫిలిప్పీన్స్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభం కారణంగానే ఎగుమతుల్లో కొంత జాప్యం జరిగిందని, అయితే అక్కడ అన్ని దిగుమతులపై ఆంక్షలు ఉన్నప్పటికీ కేవలం తెలంగాణ బియ్యానికి మాత్రమే మినహాయింపు లభించిందని వివరించారు. కేవలం ఒక షిప్‌మెంట్ మాత్రమే కాకినాడ పోర్టులో నిలిచిపోయిందని, అంతకు మించి అక్రమాలు ఏవీ జరగలేదని మంత్రి సభలో స్పష్టమైన వివరణ ఇచ్చారు.

# పశ్చిమాసియా సంక్షోభంతో భారత్‌కు
# ఊహించని సవాళ్లు ఎదురయ్యాయి

ఇప్పటికే సభకు వివరించారని గుర్తుచేశారు. ఈ సంక్షోభానికి త్వరగా పరిష్కారం కనుగొనాలని ప్రపంచ దేశాలన్నీ కోరుకుంటున్నాయని తెలిపారు.

ఇంధన సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

భారత్‌కు అవసరమైన ముడిచమురు, గ్యాస్, ఎరువులు వంటివి పెద్ద మొత్తంలో హర్మూజ్ జలసంధి నుంచే వస్తాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. యుద్ధం కారణంగా ఈ మార్గంలో నౌకల రాకపోకలు సవాలుగా మారాయని అన్నారు. "అయినప్పటికీ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడకుండా మా ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది" అని ఆయన వివరించారు. దేశం తన ఎల్పీజీ అవసరాల్లో 60 శాతం దిగుమతి చేసుకుంటున్నందున, సరఫరాలో అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని దేశీయ వినియోగదారులకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తిని కూడా పెంచుతున్నట్లు చెప్పారు.

వ్యూహాత్మక చర్యలతో పెరిగిన ఇంధన భద్రత

గత 11 ఏళ్లలో ఇంధన భద్రత కోసం తమ ప్రభుత్వం తీసుకున్న వ్యూహాత్మక చర్యలను ప్రధాని మోదీ వివరించారు. గతంలో కేవలం 27 దేశాల నుంచి ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్పీజీ వంటివి దిగుమతి చేసుకోగా, నేడు 41 దేశాల నుంచి దిగుమతి చేసుకునే స్థాయికి చేరామని తెలిపారు. సంక్షోభ సమయాల కోసం ముడి చమురు నిల్వలకు ప్రాధాన్యత ఇచ్చామని, ప్రస్తుతం దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని 64 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా పెంచేందుకు పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఇవి కాకుండా ఆయిల్ కంపెనీల వద్ద ఉండే నిల్వలు అదనమని అన్నారు. చమురు, గ్యాస్ సరఫరాలు నిరంతరాయంగా కొనసాగేలా వివిధ దేశాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, గల్ఫ్, ఇతర సముద్ర మార్గాలను నిశితంగా గమనిస్తున్నామని మోదీ పేర్కొన్నారు.

పరిస్థితులు ఆందోళనకంగా ఉన్నాయి

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ సంక్షోభం భారత్‌కు ఆర్థిక, జాతీయ భద్రత, మానవతా పరమైన సవాళ్లను సృష్టిస్తోందని వివరించారు. "యుద్ధంలో చిక్కుకున్న దేశాలతో, దాని ప్రభావానికి గురైన దేశాలతో భారత్‌కు విస్తృతమైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. మనకు అవసరమైన ముడి చమురు, గ్యాస్‌లో సింహభాగం ఈ ప్రాంతం నుంచే దిగుమతి అవుతోంది. ఇతర దేశాలతో మన వాణిజ్యానికి ఈ ప్రాంతం ఒక ముఖ్యమైన మార్గం కూడా. అందువల్ల, ఈ యుద్ధం మనపై తీవ్ర ప్రభావం చూపుతోంది" అని మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో సుమారు కోటి మంది భారతీయులు నివసిస్తూ, పనిచేస్తున్నారని, అలాగే వాణిజ్య నౌకల్లో పనిచేసే భారత సిబ్బంది సంఖ్య కూడా చాలా ఎక్కువని, ఈ కారణాల వల్ల భారత్ ఆందోళన సహజంగానే ఎక్కువగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

ప్రవాస భారతీయుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం

సంక్షోభ ప్రాంతాల్లోని భారతీయుల భద్రత, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. "యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ప్రభావిత దేశాల్లోని ప్రతి భారతీయుడికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నాం. నేను స్వయంగా రెండు దఫాలుగా చాలా పశ్చిమాసియా దేశాల అధినేతలతో ఫోన్‌లో మాట్లాడాను. భారతీయులకు పూర్తి భద్రత కల్పిస్తామని వారంతా హామీ ఇచ్చారు" అని తెలిపారు. దురదృష్టవశాత్తు కొందరు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు గాయపడ్డారని చెబుతూ, వారి కుటుంబాలకు అవసరమైన మద్దతు అందిస్తున్నామని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా చూస్తున్నామని వివరించారు.

ఇప్పటికే 3,75,000 మందికి పైగా భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారని, ఒక్క ఇరాన్ నుంచే 700 మంది మెడికల్ విద్యార్థులతో సహా వెయ్యి మంది వచ్చారని తెలిపారు. గల్ఫ్ దేశాల్లోని భారతీయ పాఠశాలల్లో 10, 12వ తరగతి పరీక్షలను సీబీఎస్ఈ రద్దు చేసిందని, విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

### రైతులపై ప్రభావం పడకుండా చర్యలు

పశ్చిమాసియా సంక్షోభం రైతులపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. "రైతులకు అవసరమైన ఎరువుల నిల్వలు దేశంలో పుష్కలంగా ఉన్నాయి. ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు వేయడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం. గత కొన్నేళ్లుగా మేం తీసుకున్న చర్యల వల్ల వివిధ మార్గాల్లో ఎరువుల దిగుమతి సాధ్యమైంది. రైతులకు 'మేక్ ఇన్ ఇండియా' ఎరువుల ప్రత్యామ్నాయాన్ని కూడా ఇచ్చాం" అని ఆయన వివరించారు. డీజిల్‌పై ఆధారపడటాన్ని తగ్గించేందుకు రైతులకు 22 లక్షలకు పైగా సోలార్ పంపులను అందజేసినట్లు గుర్తుచేశారు.

ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రత్యామ్నాయాలు

ఇలాంటి క్లిష్ట సమయాల్లో ఇథనాల్ బ్లెండింగ్‌పై భారత్ దృష్టి సారించడం సత్ఫలితాలనిస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. "ఇథనాల్ బ్లెండింగ్ కారణంగా మనం ఇప్పుడు ఏటా 4.5 కోట్ల బ్యారెళ్ల చమురు దిగుమతిని ఆదా చేస్తున్నాం" అని వెల్లడించారు. ప్రత్యామ్నాయ ఇంధనాలపై దృష్టిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలకు 15,000 ఈ-బస్సులను అందజేశామని తెలిపారు. పశ్చిమాసియా ఇంధన అవసరాలకు ప్రధాన వనరు అయినప్పటికీ, అక్కడి అంతరాయాల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, భారత ఆర్థిక వ్యవస్థ పునాదులు చాలా బలంగా ఉన్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రసాయనాలు, ఫార్మా, పెట్రోకెమికల్స్ వంటి రంగాలకు అవసరమైన దిగుమతుల కోసం ప్రత్యామ్నాయ వనరులను అన్వేషిస్తున్నట్లు, అలాగే భారతీయ వస్తువులను ప్రోత్సహించడానికి కొత్త ఎగుమతి మార్గాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

## గ్యాస్ సంక్షోభానికి చెక్... ఎల్పీజీకి బదులు పీఎన్జీ!

అమరావతి: రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో నెలకొన్న సమస్యలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగంపై దృష్టి సారించడమే సరైన మార్గమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్ అందించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్పీజీ సరఫరా, అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టం, టెక్నాలజీ వినియోగం వంటి అంశాలపై ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, గ్యాస్ సంక్షోభాన్ని విద్యుత్ రంగానికి ఒక అవకాశంగా మలుచుకోవాలని, ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్ల వంటి వాటి వాడకాన్ని ప్రజల్లో ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో పీఎన్జీ విస్తరణకు 2.34 లక్షల కనెక్షన్లు అందుబాటులో ఉన్నప్పటికీ కేవలం 60 వేల మంది మాత్రమే వినియోగించుకుంటున్నారని అధికారులు వివరించగా.. దీనిని 100 శాతం వినియోగంలోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ప్రతి జిల్లాలో కనీసం 10 వేల కొత్త పీఎన్జీ కనెక్షన్లు ఇచ్చేలా లక్ష్యం నిర్దేశించారు. నిలిచిపోయిన శ్రీకాకుళం - కాకినాడ పైప్‌లైన్ పునరుద్ధరణ కోసం కేంద్ర మంత్రికి తక్షణమే లేఖ రాయాలని చెప్పారు. ఏపీ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌కు అవసరమైన ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలన్నారు. వాణిజ్య రంగంలో సహజ వాయువు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు 'నేచురల్ గ్యాస్ పాలసీ'ని వచ్చే కేబినెట్ సమావేశం ముందుకు తీసుకురావాలని స్పష్టం చేశారు. విద్యా సంస్థలు, ఆస్పత్రులు, అంగన్‌వాడీలు, అన్న క్యాంటీన్లు, హోటళ్లకు ప్రాధాన్యతా క్రమంలో ఎల్పీజీ సిలిండర్లు సరఫరా చేయాలన్నారు. గత ఐదు రోజులుగా గృహావసరాలకు రోజుకు సగటున 1.80 లక్షల సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని, మరో 14,444 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు.

### పంట నష్టంపై మార్చి 26లోగా నివేదిక

అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో జరిగిన పంట నష్టంపై ప్రాథమిక వివరాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 26వ తేదీలోగా పంట నష్టంపై పూర్తిస్థాయి అంచనాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో జీఎస్‌డీపీ 40 శాతం, ఉత్పాదన 71 శాతం పెరిగిన నేపథ్యంలో పంటల నిర్వహణ, పంటల మార్పిడిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

### పాలనలో టెక్నాలజీ వినియోగంపై ప్రశంస

టెక్నాలజీ వినియోగంతో అన్ని రంగాల్లో అద్భుత ఫలితాలు సాధించవచ్చని, దీనికి తిరుమలలో పెరిగిన దర్శనాల సంఖ్యే నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో తిరుమలలో క్యూలైన్ల నిర్వహణ మెరుగుపడిందని, భక్తుల నిరీక్షణ సమయం తగ్గి దాదాపు 20 శాతం అదనపు దర్శనాలు సాధ్యమయ్యాయని వివరించారు. అత్యాధునిక ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటుతో ప్రసాదం నాణ్యత పెరిగిందని, భక్తులు, శ్రీవారి సేవకుల్లో సంతృప్తి వ్యక్తమవుతోందని అన్నారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన శాఖలు కూడా మెరుగైన ప్రజా సేవల కోసం ఏఐ ఇంటిగ్రేషన్‌పై దృష్టి సారించాలని ఆదేశించారు. ఐఓటీ పరికరాలు, సెన్సార్లు, సీసీటీవీల ద్వారా వేగంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంతో సాగు వ్యయం తగ్గించి, ఉత్పత్తి పెంచేలా చూడాలని, ఇందుకు పొరుగు రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. రాష్ట్రంలో బ్యాండ్ విడ్త్ పెంచాలని, ప్రభుత్వ శాఖలు డేటాను సమర్థంగా వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో
# మరో కీలక ముందడుగు

మొదటి పేజి తరువాయి

ఈ ప్రాజెక్టును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంయుక్త భాగస్వామ్యంతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. దీని ద్వారా ఏటా 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభించడం అనేది ఈ ప్రాంత యువతకు గొప్ప వరం. ఆంధ్రప్రదేశ్‌పై, మా ఎన్డీయే ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ఇంత భారీ పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చినందుకు ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్, సీఈఓ దిలీప్ ఉమెన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. పర్యావరణ శాఖ మంత్రి హోదాలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. "ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కర్బన ఉద్గారాలను (కార్బన్ ఫుట్‌ప్రింట్) పరిమితం చేసేలా ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నారని తెలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్న సంస్థలను మేం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాం" అని వివరించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, హోం మంత్రి అనిత, ఇతర మంత్రులు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటానే
# రూ. 4,571 కోట్లు ఉంది

మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన మూడు డీఏ బకాయిలను తమ ప్రభుత్వం త్వరలోనే క్లియర్ చేయబోతున్నట్లు ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ. 40 వేల కోట్లకు పైగా బిల్లులను పెండింగ్‌లో పెట్టిందని, అందులో ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటానే రూ. 4,571 కోట్లు ఉందని భట్టి విక్రమార్క వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ బకాయిలను మానవతా కోణంలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రిటైర్మెంట్ ప్రయోజనాలను కూడా గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, వాటిని కూడా త్వరలోనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, అలాగే ఉద్యోగుల కోసం క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కూడా అందజేశామని గుర్తుచేశారు.

## హైదరాబాద్ ను మూడు ప్రత్యేక
# జోన్లుగా విభజిస్తున్నాం

మొదటి పేజి తరువాయి



నగరంలోని కాలుష్యాన్ని తగ్గించేందుకు ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలన్నింటినీ వెలుపలికి తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే లక్ష్యంగా అండర్‌పాస్‌లు, సర్ఫేస్ రోడ్లు మరియు భారీ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సీఎం తెలిపారు. ముఖ్యంగా శామీర్‌పేట, మేడ్చల్ వైపు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక కారిడార్లు నిర్మిస్తామని, దీని కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలతో మాట్లాడి భూసేకరణ చేస్తున్నామని పేర్కొన్నారు. మెట్రో రైలు విస్తరణకు ఎల్ అండ్ టీ సంస్థ ముందుకు రాకపోవడంతో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వమే రూ.15 వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకుందని, త్వరలోనే మరో 76 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరిస్తామని భరోసా ఇచ్చారు. నగర సుందరీకరణలో భాగంగా మూసీ నది పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరిస్తే మూసీ సుందరీకరణ వేగంగా పూర్తవుతుందని రేవంత్ రెడ్డి వివరించారు. అలాగే 30 వేల ఎకరాల్లో అత్యాధునిక 'ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేదని, గతంలో గుజరాత్ అభివృద్ధి కోసం అన్ని పార్టీలు ఎలాగైతే కలిశాయో, హైదరాబాద్ అభివృద్ధి కోసం కూడా ప్రతిపక్షాలు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# విజయమ్మ లేఖ నిజం..
## దమ్ముంటే జగనే సమాధానం చెప్పాలి

మొదటి పేజి తరువాయి

వివేకానంద రెడ్డి హత్య కేసును పక్కదారి పట్టించేందుకే వైసీపీ నేతలు ఆస్తుల వివాదాన్ని తెరపైకి తెస్తున్నారని ఆమె మండిపడ్డారు. తన తల్లి వైఎస్ విజయమ్మ విడుదల చేసిన లేఖలోని ప్రతి అక్షరం నిజమని, దమ్ముంటే ఆ లేఖపై జగనే నేరుగా మాట్లాడాలని సవాల్ విసిరారు. సోమవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వైసీపీ నేతలపై అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఆస్తుల కోసం కాదు.. న్యాయం కోసమే పోరాటం

వివేకానంద రెడ్డిది హత్య అని తాను నిజం మాట్లాడటమే నేరమైందని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. "నిజం చెప్పినందుకే నాపై ఇంతగా విరుచుకుపడుతున్నారు. వివేకా హత్య కేసులో సాక్షి మీడియా ఏడు గంటల పాటు గుండెపోటు అని ఎందుకు ప్రచారం చేసిందో చెప్పే ధైర్యం వైసీపీ నేతలకు లేదు. దానికి సమాధానం చెప్పాల్సింది అవినాష్ రెడ్డి, సాక్షిని నడుపుతున్న భారతీ రెడ్డి. ఆ విషయంపై మాట్లాడలేక, ఆస్తులంటూ కొత్త వివాదాన్ని సృష్టిస్తున్నారు," అని షర్మిల విమర్శించారు. తాను ఆస్తుల కోసం పాకులాడుతున్నట్టు, చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారినట్టు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని అన్నారు. తన పోరాటం ఆస్తుల కోసం కాదని, ఒకవేళ అదే తన అజెండా అయితే తెలంగాణలో కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోనే పార్టీ పెట్టేదాన్నని స్పష్టం చేశారు. జగన్‌తో తాను సంతకం చేసిన ఎంఓయూ పత్రాలను ఇన్నాళ్లూ కోర్టుకు సమర్పించలేదని, కేవలం జగన్ తన తల్లిపై కేసు వేయడం వల్లే ఆ పత్రాలు బయటకు వచ్చాయని వివరించారు.

విజయమ్మ లేఖ వాస్తవం.. దమ్ముంటే కాదనమనండి

తన తల్లి విజయమ్మ విడుదల చేసిన లేఖపై వైసీపీ సైతాన్ సైన్యం చేస్తున్న దుష్ప్రచారాన్ని షర్మిల తిప్పికొట్టారు. "విజయమ్మ అంటే రాజశేఖర్ రెడ్డి గారిలో సగం. ఆయన ఆశయాలకు సజీవ రూపం. అలాంటి వ్యక్తి, నలుగురు బిడ్డలకు ఆస్తి సమానంగా పంచాలన్నది రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశమని, జగన్ అన్యాయం చేస్తున్నాడని లేఖలో స్పష్టంగా రాశారు. ఈ గోబెల్స్ ప్రచారం ఆపాలని కూడా చెప్పారు. ఇకనైనా డీసెన్సీ ఉన్నవాళ్లు ఎవరూ ఈ విషయం మాట్లాడరు. ఇంకా మాట్లాడుతున్నారంటే, మొరగడం కుక్కల నైజం అనుకోవాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ లేఖలోని సంతకం తన తల్లిది కాదని, ఒత్తిడితో పెట్టించానని వైసీపీ ప్రచారం చేస్తోందని, నిజంగానే ఆ సంతకం ఆమెది కాకపోతే విజయమ్మే స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. జగన్ అయినా తన తల్లితో మాట్లాడించి నిజానిజాలు చెప్పించొచ్చు కదా అని నిలదీశారు.

దమ్ముంటే జగనే మాట్లాడాలి

ఈ ఆస్తుల వివాదం పూర్తిగా వ్యక్తిగతమైనదని, దీనిపై మాట్లాడాల్సింది జగన్మోహన్ రెడ్డి అని షర్మిల అన్నారు. "ఇది జగన్ వ్యక్తిగత, ఆస్తులకు సంబంధించిన విషయం. దీనిపై ఆయన పార్టీ నేతల చేత, సోషల్ మీడియా సైన్యం చేత ఎందుకు మాట్లాడిస్తున్నారు? రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశం, ఇద్దరం కలిసి సంతకాలు చేసిన ఎంఓయూ గురించి తెలిసిన జగన్ మాట్లాడాలి కదా? అంటే, ఆయనకు మాట్లాడే దమ్ము లేక ఇతరుల వెనుక దాక్కుంటున్నారని అనుకోవాలా?" అని షర్మిల ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం ప్రత్యేక హోదాను, పోలవరాన్ని తాకట్టు పెట్టి మోదీకి దత్తపుత్రుడిగా మారింది జగనేనని, తాను కాదని ఆమె ఆరోపించారు.

వైసీపీ నేతలపై తీవ్ర వ్యాఖ్యలు

రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసమే తాను, తన తల్లి రాజకీయాల్లో ఉన్నామని, జగన్‌లా స్వార్థ రాజకీయాలు చేయడం లేదని షర్మిల అన్నారు. ఫ్రంట్ పేజీలో రాజశేఖర్ రెడ్డి గారి ఫోటో వేసుకుని సత్యమేవ జయతే అని చెప్పుకునే సాక్షి పత్రికకు నిజం పట్ల గౌరవం లేదని విమర్శించారు. జగన్‌కు నిజం వైపు నిలబడే ధైర్యం లేకపోవడం వల్లే తన పార్టీలోని నాయకులతో తనపై విమర్శలు చేయిస్తున్నారని షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వాళ్లను నాయకులు అనాలో, కుక్కలు అనాలో మీరే అనుకోండి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్నది జగనే అని, ఆయన దర్శకత్వంలోనే ఈ నాటకం నడుస్తోందని ఆమె ఆరోపించారు.

నిజం దృష్టి తెలుగు న్యూస్
TG/TEL/25/A3731
గురువారం 26-03-2026

# దోమ చందా గ్రామ శివారు గోదావరి నది నుండి వినూత్న రీతిలో జోరుగా అక్రమ ఇసుక రవాణా

**నదికి వెళ్లే రోడ్డు గుండా అక్రమ ఇసుక నిల్వలు...**

**తార వాహనాలలో వెనువెంట తరలిస్తున్న అక్రమార్కులు...**

**అక్రమ ఇసుక రవాణాకు, నిలువలకు కొమ్ముకాస్తున్న జిపిఓ, ఆర్ ఐ, ఒక నాయకుడు...**

కమ్మర్పల్లి మండల **మార్చి 25 నిజం న్యూస్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఎర్గట్ల మండలంలోని దోమ చందా గ్రామంలో గ్రామ శివారులో గల గోదావరి నది తీరాన నుండి, గోదావరి నదిలో వినూత్న రీతిలో నీరు నిల్వ ఉన్నప్పటికీ నీటిని వేరు చేస్తూ, సన్నం ఇసుకను ట్రాక్టర్లలో నింపుతూ అలాంటి మోటార్ల నదిలోనే ఏర్పాటు చేసి యదేచ్చగా ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తూ, గోదావరి నది మధ్యకు రోడ్డు గుండా ఇసుక నిల్వలు ఏర్పాటు చేసి, ఇసుక నిలువల నుండి రాత్రివేళ భారీ తార వాహనాలలో అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. గత కొన్ని నెలలుగా గ్రామంలోని గోదావరి నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న, సంబంధిత గ్రామస్థాయి జి పి ఓ, ఆర్ ఐ, ప్రతిరోజు, గ్రామ పోలీస్ గాని గ్రామాలలో సందర్శిస్తున్నామని చెబుతున్నప్పటికీ, ఇట్టి అధికారులకు అక్రమ ఇసుక రవాణా, అక్రమ ఇసుక నిలువలు తెలియలేదంటే అతిశయోక్తిగా నమ్మశక్యంగా లేదని స్థానికులు, మండల వాసులు అధికారుల తీరు పట్ల అసంతృప్తి ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థాయి అధికారులపై ఒక నాయకుడు అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి, అక్రమ ఇసుక రవాణాకు కొమ్ము కాయడం వల్ల, అధికారులు తమ వాటాలు దండుకుంటూ, మండల తాసిల్దార్ ను, ఇటు జిల్లా నాయకులను తప్పు దోవ పట్టించడం జరుగుతుందని స్థానిక వాసులు, మండల వాసులు పేర్కొంటున్నారు. గ్రామంలో ప్రైవేట్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఇసుక,మన వాహనం లో నమోదు కాకున్నప్పటికీ, అభివృద్ధి పనుల పేరుతో అక్రమంగా ఇసుక తరలిస్తూ, అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్తే తమకు ఎలాంటి సమాచారం లేదని, సమాచారం ఉంటే తాసిల్దార్ దృష్టికి తీసుకు వెళ్లే వారమని స్థానిక గ్రామ కార్యదర్శి వెల్లడించారు. ఇన్చార్జి జిపిఓ, ఆర్ ఐ కి సమాచారం, ఉన్నప్పటికీ, ఒక నాయకుడి ఒత్తిడి మేరకు ప్రతిరోజు గోదావరి నది నుండి వందల ట్రాక్టర్ల ట్రిప్పులు కొనసాగిస్తూ, అదే దారిలో ఇసుక నిలువలు ఏర్పాటు చేస్తూ, తార వాహనాలలో వేనువెంట ఇసుక నిల్వలనుండి అక్రమ ఇసుక రవాణా తరలిస్తూ, అక్రమార్కులు ఏదొచ్చాగా అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఒక గ్రామ నాయకుడు, మరో నాయకుడు కలిసి అధికారులపై పైరవీలు చేస్తూ, అక్రమ ఇసుక రవాణా కు ప్రధాన సూత్రధారి నిర్మల్కు చెందిన కాంట్రాక్టర్ గ్రామంలో టెండర్ వేసి దక్కించుకున్నట్లు, టెండర్ వేసి ఇసుకను దక్కించుకున్న వ్యక్తి అని, దోమ చందా గోదావరి నది నుండి ఇసుక రవాణా చేస్తూ, అక్రమంగా ఇసుక నిల్వలు ఏర్పాటు చేసి, దోమచంద గ్రామం నుండి నిర్మల్, మెట్పల్లి మీదుగా భారీ వాహనాలలో ఇతర దూర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని స్థానిక వాసులు, మండల వాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు, జిల్లా అధికారులు మేల్కొని వెంటనే ఇసుక నిల్వలను సీజ్ చేయాలని, అక్రమ ఇసుక రవాణా నియంత్రించి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న, అధికారులపై చర్యలు చేపట్టాలని, మన ఇసుక,మన వాహనంలో ఇసుక కోసం నమోదు చేసుకున్న వారికే ఇసుక అందించి ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక





చర్యలు చేపట్టాలని, స్థానిక వాసులు, మండల వాసులు కోరుతున్నారు, అక్రమ ఇసుక రవాణాకు వత్తాసు పలుకుతున్న నాయకులపై జిల్లా నాయకత్వం చర్యలు చేపట్టి ప్రభుత్వ నిబంధనలను పాటించని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే నాయకులపై చర్యలు చేపడితే, అక్రమ ఇసుక రవాణాను నియంత్రించవచ్చని, ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, అంతేకాకుండా గ్రామపంచాయతీకి సైతం అభివృద్ధి పనుల పేరుతో చేస్తూ నిధులు జమవుతాయని, అభివృద్ధి పనుల ఇసుకకు ప్రజలు మొగ్గు చూపే విధంగా జిల్లా నాయకులు సైతం చర్యలు చేపట్టాలని స్థానికులు, మండల వాసులు కోరుతున్నారు.

# “కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు”

**-బిఆర్ టీయు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

**నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, మార్చి 25:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపన్నపల్లి తండా ఇండస్ట్రీ ఏరియా” రెడీమిక్స్ కంపెనీ”లో అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... ఏమి కారణం లేకుండా అజిత్ కుమార్ సింగ్ ని, డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది... రెడీమిక్స్ సెక్యూరిటీ వర్కర్ అజిత్ కుమార్ సింగ్ కి సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000/- వేల “పిఐపిఎల్ ప్రైవేట్ లిమిటెడ్” కంపెనీ వాళ్ళు ఇవ్వాల్సి ఉండగా ఆ డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేసుకుంటూ అజిత్ కుమార్ సింగ్ ని పట్టించుకోకపోవడం జరిగింది... అజిత్ కుమార్ సింగ్ రెడీ మిక్స్ సెక్యూరిటీ వర్కర్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ అజిత్ కుమార్ సింగ్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, “శేర్లింగంపల్లి గోపన్నపల్లి తాండ రెడీమిక్స్ కంపెనీ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ వర్కర్ కు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, అజిత్ కుమార్ సింగ్ కి మొత్తం సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం




32000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర ప్రజా సంఘాల నేతలకు వినతి

**అఖిలపక్ష ఐక్యవేదిక, గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక కమిటీ**



వనపర్తి బ్యూరో **మార్చి 25 నిజం న్యూస్:** హైదరాబాదు సోమాజిగూడ ప్రెస్ క్లబ్బులో రాష్ట్ర ప్రజా సంఘాల నేతలు పృథ్విరాజు యాదవ్, తెలంగాణ విఠల్, విమలక్కలను కలిసి వనపర్తి జిల్లా సమస్యలపై చర్చించి వినతి పత్రం సమర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక, గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక కమిటీ. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ నాకు ఉన్న పరిచయంతో డాక్టర్ పృథ్వీరాజ్ అన్నకు ఫోన్ చేసి సమస్యలు వివరించడంతో వెంటనే స్పందించి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ రండి విటల్, విమలక్క కూడా వస్తుంది మాట్లాడదాం అని చెప్పడంతో గొల్లపల్లి బిచీర్కపల్లి అఖిలపక్ష కమిటీని వెంట తీసుకుని అక్కడికి వెళ్లి పృథ్వీరాజ్, విట్టల్, విమలక్కల ను కలిసి వనపర్తి లో జరుగుతున్న సమస్యలను గొల్లపల్లి, చీరకపల్లి రిజర్వాయర్ గురించి వివరించడంతో పాటు వనపర్తికి రమ్మని ఆహ్వానించడం జరిగింది. వెంటనే స్పందించిన ముగ్గురు నేతలు త్వరలో వీలు చూసుకొని వనపర్తికి వస్తామని అలాగే గొల్లపల్లి కి కూడా వస్తామని, వారి ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది. త్వరలో జరిగే అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా సతీష్ యాదవ్ నిర్వహించబోయే రౌండ్ టేబుల్ సమావేశానికి రమ్మని చెప్పడం జరిగింది. వారు వస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా” సతీష్ యాదవ్, బీఎస్పీ ఎమ్మెల్యే కాంటెస్టెంట్ అభ్యర్థి మై బూస్, మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్ నాయక్, గోపాల్ రావు,దొడ్ల రాములు,మద్గం రమేష్, సునిల్ కుమార్, మహమూద్, జమ్మి శేషయ్య,తలారి కుర్మయ్య, బొగ్గు వెంకటేష్, బోయ రాములు, జూపల్లి కుమార్ రావు, దౌడ రాజు దానయ్య, జూపల్లి భాస్కర్ రావు,గనేష్ బొగ్గు సలేశ్వరం జెట్టి రాములు, రామ చంద్రయ్య, మహేష్. బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా ఫోరం ఫర్ ఆర్.టి.ఐ అండ్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రొంగల అర్జున్

**తుని కేంద్రంగా సేవలందిస్తున్న ఆర్. అర్జున్‌కు కాకినాడ జిల్లా ఫోరం ఫర్ ఆర్.టి.ఐ అండ్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి**



తుని: **మార్చి 25 నిజం న్యూస్:** సంవత్సరాలుగా తుని కేంద్రంగా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజ శ్రేయస్సే ధ్యేయంగా ప్రజలకు చేరువగా పనిచేస్తున్న ఆర్. అర్జున్‌ను ఫోరమ్ ఫర్ ఆర్.టి.ఐ అండ్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గుర్తించి, కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా నియమించింది. ఈ మేరకు సంస్థ కమిటీ సభ్యులు అర్జున్‌తో పలు మార్లు చర్చించి, ఆయన సేవలను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈరోజు తునిలో జరిగిన కార్యక్రమంలో అధికారికంగా నియామక ఉత్తర్వులను అందజేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడు చేతుల మీదగా అర్జున్‌కు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు మరియు జాతీయ చైర్మన్ కొమ్మోజు రమేష్ మాట్లాడుతూ, అర్జున్ నిస్వార్థంగా, ఎటువంటి లాభాపేక్ష లేకుండా సమాచార హక్కు చట్టం ఆర్.టి.ఐ మరియు మానవ హక్కులపై అవగాహన సదస్సులను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు కృషి చేయాలని కోరారు. ఇక, ఈ బాధ్యతను స్వీకరించిన ఆర్. అర్జున్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నిస్వార్థ సేవాభావంతో సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్ సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర కేబినెట్ చారిత్రక నిర్ణయం వృద్ధుల సంక్షేమానికి కీలక తీర్మానం

**నిజం న్యూస్ హైదరాబాద్, మార్చి 25:** తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్ కు ఆమోదం తల్లిదండ్రులను ఆదరించని వారిపై కఠిన నిర్ణయం వేతనాల్లో 15 శాతం లేదా రూ.10 వేలు పేరెంట్స్ కి ఇచ్చేలా బిల్లు ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజాప్రతినిధుల జీతాల్లో కోత

# రాజన్న టీమ్ ఫిర్యాదుతో హుటాహుటిన సమస్యలకు పరిష్కారం చూపిన డీసీ చాముండేశ్వరి.




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 25:** ఎల్లమ్మ బండ భారతి విద్యాలయ స్కూల్ వద్ద ఉన్న కమ్యూనిటీ హాలు కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి వారి సొంత రాజకీయ పార్టీ ఫ్లెక్సీలు వేసుకొని సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని, ఖూనజ సెంటర్ వద్ద పేరుకుపోయిన మట్టి వల్ల వచ్చే పేషెంట్లు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బంది అవుతుందని రాజన్న టీమ్ సభ్యుడు బుల్లెట్ రవి ఆల్విన్ కాలనీ సర్కిల్ డిసి ఛాముండేశ్వరి కి ఫిర్యాదు చేయగా. డిసి చాముండేశ్వరి వెంటనే చర్యలు చేపట్టి అధికారులను ఆదేశించి కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న ఫ్లెక్సీలు తొలగించడం జరిగింది. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ఖూనజ వద్ద పేరుకుపోయి ఉన్న మట్టిని తొలగించడం జరిగింది. ప్రజావాణిలో కంప్లైంట్ ఇచ్చిన వెంటనే స్పందించి త్వరితగతిన కమ్యూనిటీ హాల్ ఖూనజ వద్ద ఉన్న మట్టిని తొలగించినందున స్థానికులు డిసి చాముండేశ్వరి పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. కమ్యూనిటీ హాలు ఎల్లమ్మబండ లో గల అన్ని కాలనీలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో అన్ని కాలనీల సభ్యులు డిసిచాముండేశ్వరి కి రాజన్న టీమ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# కార్యకర్తకు అండగా తెలుగుదేశం పార్టీ...!

**కట్రం స్వామి దొర**



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, **మార్చి 25 నిజం న్యూస్:** అశ్వరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కట్రం స్వామి దొర ఆదేశాల మేరకు అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రము పరిధి వెంకటాపురం గ్రామ నివాసి తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ జవ్వాజి భద్రం తల్లి అయినా మారెమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు.ఆమె దశదిన కర్మలకు 100 కేజీ బియ్యం తెలుగుదేశం పార్టీ తరఫున వితరణ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న టిడిపి కార్యకర్తలకు ఎప్పుడు ఆయన అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పానుగంటి రామారావు,మండల ప్రధాన కార్యదర్శి కుంజ వెంకటేష్, షేక్ నాగుల్ మీరా, పలగని చెన్నారావు,బొప్పి గోపులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటిద్దాం

**సురక్షితంగా గమ్యం చేరుదాం**

**కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్ రెడ్డి**



కమ్మర్‌పల్లి, **మార్చి 25 నిజం న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమంలో భాగంగా బుధవారం నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమ్మర్‌పల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ జి. అనిల్ రెడ్డి హాజరై వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రతపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ కింది అంశాలను వివరించారు: వాహనం నడిపేటప్పుడు కేవలం మన డ్రైవింగ్ పైనే కాకుండా, ఎదుటివారు చేసే పొరపాట్లను కూడా గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని, తద్వారా ప్రమాదాలను ముందే నివారించవచ్చని తెలిపారు. వాహనాలను ఎప్పుడూ కుడి వైపు నుండి మాత్రమే ఓవర్‌టేక్ చేయాలని, ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రమాదం జరిగినప్పుడు ప్రాణరక్షణ కవచంలా పనిచేస్తుందని గుర్తుచేశారు. ’రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఒక కుటుంబం మొత్తం రోడ్డున పడుతుంది. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించి, తమ ప్రాణాలను కాపాడుకోవాలని కమ్మర్పల్లి మండల ఎస్.ఐ.అనిల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందని పోలీసులు సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా మండల వ్యాప్తంగా ఇలాంటి మరిన్ని అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా పోలీసులు వెల్లడించారు.

# పాము కాటుకుగురైన విద్యార్థిని పరామర్శించిన బీసీ నాయకులు




**మార్చి 25 నిజం న్యూస్:** తెలంగాణ బి.సి. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల గురుకుల గిరిజన బాలుర పాఠశాలలో విద్యార్థికి పాముకాటు గురికావడం విషయాన్ని తెలుసుకుని, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా నాయకులు పాఠశాల బుధవారం రోజున వెళ్లి పాఠశాల ప్రిన్సిపాల్ అమర్నాథ్ సింగ్ ని కలవడం జరిగింది. పాము కు పాము కాటుకు గురైన విద్యార్థి విషయంపై వారు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం విద్యార్థి బానోత్ చరణ్ ఆర్యోగ్యం మెరుగు అవడంతో బీసీ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థిని పరమర్శించారు.ఇకపై ఇలాంటివి మళ్లీ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బీసీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డిస్ట్రిక్ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు మంగలి ఎల్లయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ తోట నాగేంద్ర వర ప్రసాద్, రాష్ట్ర బీసీ కో-ఆర్డినటర్ పసుపునూరి నరేందర్,పాల్గొనడం జరిగింది.

# చౌటుప్పల్: భక్తికి నిదర్శనం.. రోకలి తలంబ్రాలు



మునుగోడు **మార్చి 25 నిజం న్యూస్:** భక్తికి శ్రమ తోడైతే వచ్చే తృప్తి వెలకట్టలేనిదని చౌటుప్పల్ మహిళా భక్తులు నిరూపించారు. స్థానిక సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఈ నెల 27న జరగనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవానికి వారు వినూత్నంగా సిద్ధమయ్యారు. యంత్రాల ద్వారా వచ్చే బియ్యం కాకుండా, సంప్రదాయ పద్ధతిలో వడ్లను రోకలితో దంచి తలంబ్రాలను సిద్ధం చేశారు. స్వామివారి సేవలో భాగంగా మహిళలు సాగించిన ఈ వినూత్న కృషి అందరినీ ఆకట్టుకుంది.

# పూర్తి ఇంటి పన్నులు చెల్లించి ఆదర్శంగా నిలిచిన రాజపేట గ్రామపంచాయతీ పాలకవర్గం




యాదాద్రి భువనగిరి జిల్లా స్టాఫర్ **మార్చి 25 నిజం న్యూస్:** రాజాపేట మార్చి 25, స్ఫూర్తి న్యూస్ :రాజపేట గ్రామ పంచాయతీ పాలకవర్గం బుధవారం రోజున తమ పూర్తి ఇంటి పన్నులు చెల్లించి ఆదర్శంగా నిలిచారు. ఇంటి పన్ను రసీదులను పంచాయతీ కార్యదర్శి సాయిలు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోయ మధు ఉపసర్పంచ్ నమిల కేదారి గౌడ్, వార్డు సభ్యులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పనులు పూర్తిగా చెల్లించాలని అన్నారు. గ్రామంలోని ఇంటి యజమానులు కట్టే ఇంటి పన్నులు,గ్రామ అభివృద్ధికి మరియు, రోడ్లు, డ్రైనేజీ, వంటి మౌలిక సదుపాయాలకు ఉపయోగపడుతుందని, గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పన్నులు పూర్తిగా చెల్లించి, అభివృద్ధికి సహకరించాలని జిల్లాలోనే రాజపేటను ఆదర్శంగా నిలపాలని కోరారు. పాలకవర్గం మొత్తం 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నును పూర్తిగా చెల్లించామని తెలియజేశారు.

# శ్రీరామనవమి సందర్భంగా పూర్వ విద్యార్థుల అన్న ప్రసాద వితరణ




రాజాపేట, **మార్చి 25 నిజం న్యూస్:** రాజపేట మండల కేంద్రానికి చెందిన 2005 – 06 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు శ్రీరామనవమి సందర్భంగా అందిస్తున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనాలని సోషల్ మీడియా ద్వారా కోరారు. బుధవారం వారు వివరాలు చెబుతూ రాజపేటకు చెందిన 2005 – 06 ఎస్ఎస్సి విద్యార్థులు అందరూ కలసి ఈనెల 27వ తేదీన రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం అనంతరం పాల్గొన్న భక్తులకు, ప్రజలకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 500 మంది భక్తులకు ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం వీక్షించి అన్న ప్రసాద వితరణ లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఆదిత్య బిర్లా నుంచి సూపర్ టర్మ్ ప్లాన్.. అద్భుతమైన బెనిఫిట్స్..!




హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను కూడా అందించేలా ఈ 'ఆల్-ఇన్-వన్ ప్యూర్ ప్రొటెక్షన్ టర్మ్ ఇన్సూరెన్స్' రూపొందించింది. కస్టమర్ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ, పాలసీదారుల సంక్షేమానికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. ఈ ప్లాన్.. భారతదేశపు విభిన్న ఆర్థిక సేవల దిగ్గజం ఆదిత్య బిర్లా క్యాపిటల్లో భాగమైన ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సరికొత్త ఏబీఎస్ఎల్ఐ సూపర్ టర్మ్ ప్లాన్‌ను ఆవిష్కరించింది. నిర్దిష్ట లక్ష్య ఆధారిత ఆర్థిక భద్రతను అందించడమే కాకుండా, అంతర్గతంగా హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను కూడా అందించేలా ఈ 'ఆల్-ఇన్-వన్ ప్యూర్ ప్రొటెక్షన్ టర్మ్ ఇన్సూరెన్స్' రూపొందించింది. కస్టమర్ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ, పాలసీదారుల సంక్షేమానికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

**సూపర్ టర్మ్ ప్లాన్ అందించే మూడు రకాల కవరేజీ ఆప్షన్లు:** లెవెల్ కవర్ ఇది పాలసీ టర్మ్ అంతటా స్థిరంగా నిర్దిష్ట సమ్ అష్యూర్డ్‌ను అందిస్తుంది. పాలసీదారు మరణానంతరం ఈ మొత్తం ఒకేసారి, లేదా నెలవారీ ఆదాయం రూపంలో, లేదా ఈ రెండింటిని చెల్లిస్తుంది. పెరిగే కవరేజీ దీని ప్రకారం కాలక్రమేణా కవరేజీ పెరుగుతుంది. ఏటా సమ్ అష్యూర్డ్ 5 శాతం చొప్పున (సాధారణ వడ్డీ) పెరుగుతుంది. రిటర్న్ ఆఫ్ ప్రీమియంతో లెవెల్ కవర్: పాలసీ మెచ్యూర్ అయ్యేంత వరకు పాలసీదారు జీవించి ఉన్న పక్షంలో డెత్ బెనిఫిట్‌తో పాటు కట్టిన మొత్తం ప్రీమియంలు 100 శాతం వాపసు ఉంటుంది.

**ప్రయోజనాలు:** సమగ్ర ఆరోగ్య నిర్వహణ: పటిష్టమైన లైఫ్ ప్రొటెక్షన్‌తో పాటు పాలసీ టర్మ్ అంతటా హెల్త్ మేనేజ్‌మెంట్ సర్వీసులు అందించేలా ఈ ప్లాన్ రూపొందించింది. తద్వారా పాలసీదారులు తమ కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పిస్తూనే, తమ ఆరోగ్యాన్ని కూడా పర్యవేక్షించుకుంటూ, సంరక్షించుకునేందుకు వీలవుతుంది.

**ఎన్‌హాన్స్‌డ్ లైఫ్ స్టేజ్ ప్రొటెక్షన్:** జీవితకాలంలో వివాహం, పిల్లలు పుట్టడం లేదా గృహ రుణం వంటి సందర్భాలను బట్టి సమ్ అష్యూర్డ్‌ను పెంచుకునేందుకు ఈ ఆప్షన్ ఉపయోగపడుతుంది. ఈ ఆప్షన్‌ను ప్రారంభంలోనే ఎంచుకోవాలి. నిర్దేశిత అర్హతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.

**తక్షణ క్లెయిమ్ చెల్లింపు:** సూపర్ టర్మ్ ప్లాన్ 'ఇన్‌స్టంట్ పేమెంట్ ఆన్ క్లెయిమ్ ఇంటిమేషన్' సదుపాయాన్ని అందిస్తుంది. దీని ద్వారా క్లెయిమ్ నమోదైన ఒక పని దినంలోగా నిర్దిష్ట మొత్తం చెల్లించబడుతుంది.

**డెత్ బెనిఫిట్స్:** పాలసీదారులు ప్రారంభంలోనే మూడు పే-అవుట్ ఆప్షన్లు అంటే ఏకమొత్తం, నెలవారీగా సమాన స్థాయిలో ఆదాయం, లేదా ఈ రెండింటి (ఇన్‌కం ప్లస్ లంప్సమ్)ను ఎంచుకోవచ్చు.

**వాయిదాలలో ప్రయోజనాలు:** అదనంగా స్టాజర్డ్ డెత్ బెనిఫిట్ ఆప్షన్‌తో నామినీ ఐదేళ్ల వ్యవధిలో బెనిఫిట్స్‌ను నెలవారీ వాయిదాల రూపంలో కూడా పొందవచ్చు.

**ఇన్‌కం బెనిఫిట్ కమ్యుటేషన్:** ఈ ప్లాన్‌లో కమ్యుటేషన్ ఆఫ్ ఇన్‌కం బెనిఫిట్ కూడా ఉంది. ఇన్‌కం బెనిఫిట్ అందుకునే వ్యవధిలో ఎప్పుడైనా సరే నెలవారీ ఆదాయ చెల్లింపులను ఏకమొత్తం కింద మార్చుకునేందుకు నామినీకి వెసులుబాటు ఉంటుంది. ఈ ప్లాన్ గురించి ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎండీ అండ్ సీఈవో మిస్టర్. కమలేష్ రావు మాట్లాడుతూ.. దీర్ఘకాలిక భద్రత, నిశ్చింతను కలిగించే బీమా పథకాలతో వ్యక్తులు, కుటుంబాలకు సాధికారత కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. సరళతరమైన కవరేజీ, పూర్తి స్థాయిలో హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలు, క్రిటికల్ ఇల్‌నెస్, వైకల్యం సహా జీవితపు అనిశ్చితుల నుంచి కూడా భద్రతను అందించేలా సూపర్ టర్మ్ ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు.

# కోట్లాది మంది సభ్యులను హెచ్చరించిన ఈపీఎఫ్‌వో.. ఎందుకో తెలుసా




పీఎఫ్ ఖాతాలకు సంబంధించిన సేవల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించాలని ఈపీఎఫ్‌వో ??సభ్యులకు సూచించింది. ఈపీఎఫ్‌వో ??తన అన్ని పార్టీలకు సేవలను వేగంగా, పారదర్శకంగా, సులభంగా చేయడానికి అనేక మెరుగుదలలు చేసిందని కార్మిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.. (ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్) తన సభ్యులను థర్డ్ పార్టీ ఏజెంట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఖాతాకు సంబంధించిన చాలా ముఖ్యమైన, ప్రైవసీ సమాచారాన్ని మరే ఇతర వ్యక్తితోనూ పంచుకోవాల్సిన అవసరం లేదని సూచించింది. దీని వల్ల ఎలాంటి ప్రమాదం, మోసాన్ని నివారించవచ్చని తెలిపింది. తమ పీఎఫ్ ఖాతాలకు సంబంధించిన సేవల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించాలని ఈపీఎఫ్‌వో ??సభ్యులకు సూచించింది. ఈపీఎఫ్‌వో ??తన అన్ని పార్టీలకు సేవలను వేగంగా, పారదర్శకంగా, సులభంగా చేయడానికి అనేక మెరుగుదలలు చేసిందని కార్మిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. లో వివిధ ప్రైవేట్, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు లేదా మాజీ ఉద్యోగులు 7 కోట్లకు పైగా సభ్యులు ఉన్నారు. ఈపీఎఫ్‌వో ప్రకటన ప్రకారం.. అనేక సైబర్ కేఫ్ ఆపరేటర్లు లేదా ఫిన్‌టెక్ కంపెనీలు అధికారికంగా పూర్తిగా ఉచిత సేవలకు సభ్యుల నుండి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నట్లు గుర్తించింది. చాలా సందర్భాలలో ఈ ఆపరేటర్లు ఆన్‌లైన్ ఫిర్యాదు ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగిస్తారు. దీనిని ఏ సభ్యుడు అయినా ఉచితంగా ఉపయోగించవచ్చు. ఈపీఎఫ్‌వో సంబంధిత సేవల కోసం థర్డ్ పార్టీ కంపెనీలు లేదా ఏజెంట్లను సందర్శించడం లేదా సంప్రదించకుండా సంబంధిత వారిని హెచ్చరిస్తున్నట్లు పేర్కొంది. ఎందుకంటే ఇది వారి ఆర్థిక డేటాను బహిరంగపరచవచ్చు. అలాగే, సంస్థలకు అధికారం ఇవ్వదు. క్లెయిమ్ దాఖలు, బదిలీలు, కేవైసీ అప్‌డేట్, ఫిర్యాదుల ప్రక్రియతో సహా అన్ని ఈపీఎఫ్‌వో సేవలు పూర్తిగా ఉచితం. సులభంగా అందుబాటులో ఉండే ఈ సేవల కోసం థర్డ్‌పార్టీ ఏజెంట్లకు లేదా సైబర్ కేఫ్‌లకు ఎటువంటి రుసుము చెల్లించవద్దని సభ్యులను ఈపీఎఫ్‌వో కోరింది. సహాయం కోసం, సభ్యులు అధికారిక వెబ్‌సైట్ లో జాబితా చేయబడిన ప్రాంతీయ కార్యాలయాలలో ఈపీఎఫ్‌వో హెల్ప్‌లైన్‌లు లేదా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లను లను కూడా సంప్రదించవచ్చని తెలిపింది. కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటన ప్రకారం.. బలమైన ఫిర్యాదు, పర్యవేక్షణ, పరిష్కార వ్యవస్థను కలిగి ఉంది. దీనిలో సభ్యుల ఫిర్యాదులను (సెంట్రలైజ్డ్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ అండ్ మానిటరింగ్ సిస్టమ్) లేదా (గ్రీవెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేసి, వాటిని సకాలంలో పరిష్కరించే వరకు పర్యవేక్షిస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలోలో మొత్తం 16,01,202 ఫిర్యాదులు మరియు లో 1,74,328 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో 98 శాతం ఫిర్యాదులను కాలపరిమితిలోపు పరిష్కరించారు.

# కేంద్రం కీలక నిర్ణయం.. కొత్త ఎయిర్ కండిషనింగ్ నిబంధనలు



దేశవ్యాప్తంగా త్వరలో కొత్త ఏసీ నిబంధనలు అమలు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. నివేదికల ప్రకారం, ఎయిర్ కండిషనర్లు 20-28 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే అందించగలవు. వేడి ప్రాంతాలలో.. ఎయిర్ కండిషనర్లు చాలా విద్యుత్తును వినియోగిస్తాయి. వేడి ప్రాంతాలలో ప్రజలు తమని 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు సెట్ చేసుకోవచ్చు. చల్లని ప్రాంతాలలో ప్రజలు తమ ని 30 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువకు సెట్ చేసుకోవచ్చు. దీనివల్ల విద్యుత్ ఆదా అవుతుంది. సాధారణంగా 23-24 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఒక వ్యక్తికి అనుకూలంగా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎయిర్ కండిషనింగ్ నిబంధనలను రూపొందించాలని యోచిస్తోంది. దేశవ్యాప్తంగా త్వరలో కొత్త ఏసీ నిబంధనలు అమలు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. నివేదికల ప్రకారం, ఎయిర్ కండిషనర్లు 20-28 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే అందించగలవు. అంటే నుండి కనిష్ట ఉష్ణోగ్రత 20 డిగ్రీల సెల్సియస్, గరిష్ట ఉష్ణోగ్రత 28 డిగ్రీల సెల్సియస్. మీరు 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతను పొందలేరు. అదేవిధంగా మీరు 28 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతను పెంచలేరు. కేంద్ర ప్రభుత్వం అలాంటి నియమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

**కొన్ని దేశాలు ఇలాంటి నియమాలు:** అమెరికా, స్పెయిన్, జపాన్, సింగపూర్, ఆస్ట్రేలియా మొదలైన కొన్ని దేశాలలో ఎయిర్ కండిషనింగ్ నిబంధనలు అమలులో ఉన్నాయి. జపాన్‌లో ప్రభుత్వ భవనాలు 28 డిగ్రీల సెల్సియస్‌గా ప్రమాణీకరించారు. అమెరికాలో ఇళ్లలో ఏసీ ఉష్ణోగ్రతలను 26 డిగ్రీల సెల్సియస్‌గా సెట్ చేయాలని సిఫార్సు చేయబడింది. అయితే ఇది తప్పనిసరి కాదు. సింగపూర్, ఆస్ట్రేలియాలలో ఏసీని 24 నుండి 26 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంచాలని మార్గదర్శకం. స్పెయిన్‌లో కొంత ఆసక్తికరమైన నియమం ఉంది. ఇక్కడ వేసవిలో ఏసీ ఉష్ణోగ్రతను 27 డిగ్రీల కంటే తక్కువగా సెట్ చేయకూడదు. శీతాకాలంలో ఏసీ ఉష్ణోగ్రత 19 డిగ్రీల కంటే ఎక్కువగా ఉండకూడదు.

**ఎంత విద్యుత్తు ఆదా అవుతుంది?**

బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రకారం.. ఏసీ ఉష్ణోగ్రతను 20-24 డిగ్రీల సెల్సియస్‌కు సెట్ చేయడం వల్ల 26 శాతం విద్యుత్ ఆదా చేయవచ్చు. ఉష్ణోగ్రత పెరిగిన ప్రతి డిగ్రీకి విద్యుత్ పొదుపు 6 శాతం పెరుగుతుందని చెబుతున్నారు.

# ప్రణాళికతో మెరుగదల సాధ్యం.. క్రెడిట్ స్కోర్ పెంచుకోవడం చాలా సింపుల్

ఆర్థిక నిర్ణయాలు చిన్నవైనా, పెద్దవైనా తరచూ ఒక కీలకమైన అంశం మీద ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా పెరుగుతున్న ఖర్చులు, అవసరాల నేపథ్యంలో అప్పు తీసుకోవడం అనేది పరిపాటిగా మారింది. అయితే బ్యాంకులు ఇటీవల క్రెడిట్ స్కోర్ ఆధారంగా రుణాలు మంజూరు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో క్రెడిట్ స్కోర్ మెరుగుదల నిపుణులు చెప్పే టిప్స్‌ను ఓ సారి తెలుసుకుందాం. ఒక వ్యక్తి డబ్బు నిర్వహణ, క్రెడిట్ నిర్వహణ, ఖర్చు తనిఖీ వంటి అంశాలపై ఆధారపడి క్రెడిట్ స్కోర్ ఉంటుంది. అయితే క్రెడిట్ స్కోర్‌పై ప్రజలకు అవగాహన పెరుగుతున్నా కొన్ని తప్పుల వల్ల స్కోర్ గణనీయంగా పడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. క్రెడిట్ స్కోరు అనేది కేవలం ఒక సంఖ్య కాదని, రుణగ్రహీత క్రెడిట్ ప్రవర్తన, తిరిగి చెల్లించే అలవాట్లతో పాటు మొత్తం ఆర్థిక విశ్వసనీయతను సూచిస్తుంది. క్రెడిట్ స్కోర్‌లు ఆర్థిక విశ్వసనీయతకు ఒక స్నాప్‌షాట్‌ను అందిస్తున్నప్పటికీ అవి మీరు ఆర్థికంగా అప్రమత్తంగా ఉండటానికి, మీ స్టేటస్ గురించి తెలుసుకోవడంలో సహాయపడే సాధనంగా కూడా పనిచేస్తాయి. క్రెడిట్ విలువను ప్రభావితం చేసే అంశాలను అర్థం చేసుకోవడం ప్రారంభం మాత్రమే, ఆ జ్ఞానం రోజువారీ ఆర్థిక నిర్ణయాలలో ఎలా వర్తింపజేయాలనే విషయం చాలా మందికి తెలియదు. కొత్త క్రెడిట్ కార్డ్ ఆఫర్‌ను అంచనా వేయడం, రుణం కోసం ప్రణాళిక వేయడం లేదా నెలవారీ ఖర్చులను నిర్వహించడం వంటి వాటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. బలమైన క్రెడిట్ ప్రొఫైల్, ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్ స్థిరమైన క్రెడిట్ క్రమశిక్షణ ద్వారా నిర్మితమవుతాయి. సకాలంలో, పూర్తిగా బకాయిలను చెల్లించడం అనేది ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించాలని సూచిస్తున్నారు. అలాగే సకాలంలో చెల్లింపులు రుణదాతలకు విశ్వసనీయతను సూచిస్తాయి. భవిష్యత్తులో మెరుగైన క్రెడిట్ సౌకర్యాలకు మార్గం సుగమం చేస్తాయి. క్రెడిట్ స్కోర్ ఎడ్యుకేషన్ కూడా చురుకైన క్రెడిట్ నిర్వహణను ప్రోత్సహిస్తుంది. క్రెడిట్ నివేదికలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం ద్వారా వ్యత్యాసాలను గుర్తించవచ్చు. అలాగే వారి పురోగతిని ట్రాక్ చేయవచ్చు. దేశవ్యాప్తంగా క్రెడిట్ యాక్సెస్ విస్తరిస్తున్నందున ఆర్థిక అవగాహనను బలోపేతం చేయడానికి సంబంధించిన ప్రాముఖ్యత కూడా పెరుగుతుంది. దీనికి ప్రతిస్పందనగా, క్రెడిట్ బ్యూరోలు, రుణదాతలు మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఆర్థిక సమాచారాన్ని సరళీకృతం చేయడానికి, బాధ్యతాయుతమైన రుణాలను ప్రోత్సహించడానికి మరియు క్రెడిట్ నివేదికలను మరింత అందుబాటులోకి తీసుకువస్తున్నాయి.




## సిమెంట్ గిరాకీ తగ్గొచ్చు..

# డిమాండ్‌పై వర్షాల ప్రభావం




రుతుపవనాల కదలికలతో ఈసారి వర్షాకాలం ముందుగానే రావడం వల్ల మార్కెట్‌లో సిమెంట్ గిరాకీ ప్రభావితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇండియా రేటింగ్స్ చెప్తున్నది. గత ఆర్థిక సంవత్సరం (2024-25) సిమెంట్ డిమాండ్ దాదాపు 75 శాతానికి పరిమితమైందని, అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2023-24) ఇది 77 శాతంగా ఉన్నదని గుర్తుచేస్తున్నది. ఈ క్రమంలో వర్షాల ప్రభావంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) కూడా సిమెంట్ గిరాకీ సన్నగిల్లే వీలుందని అంటున్నది.

**అధిక సరఫరాతో..**

మార్కెట్‌లోకి డిమాండ్‌కు మించి సిమెంట్ సరఫరా కావడంతో దేశంలోని దక్షిణాది రాష్ర్టాల్లో సిమెంట్ ధరలు కొంతమేర పడిపోయినట్టు వ్యాపార, పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. తూర్పు రాష్ర్టాల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నట్టు తేలింది. సహజంగానే వర్షాలు పడితే నిర్మాణ పనులు ఆగిపోతాయి. ఇండ్లు, ఇతర ప్రాజెక్టులు నిలిచిపోతాయి. దీంతో వర్షాకాలంలో ఎప్పుడైనా సిమెంట్‌కు గిరాకీ తక్కువే. అయితే ఈ ఏడాది వర్షాకాలం ముందుగానే వచ్చింది. మే నెలలోనే చాలాచోట్ల వర్షాలు విస్తారంగా పడటం మొదలైంది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో అమ్మకాలు తగ్గిపోయాయి. దీనికితోడు కంపెనీలు ఉత్పత్తిని పెద్ద ఎత్తున మార్కెట్‌లోకి తీసుకురావడంతో రేట్లు కూడా పడిపోయినట్టు చెప్తున్నారు. గత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో 5 నుంచి 6 శాతానికే వృద్ధిరేటు పరిమితమైంది. 2020-21 కరోనా సమయంలో తర్వాత ఈ స్థాయి వృద్ధి కనిపించడం ఇదే.

# ఎంఎస్‌ఎంఈ పాలసీ హుళక్కే!



**ముందుకు కదలని మార్గదర్శకాల ఫైలు**

**సచివాలయం నుంచి పరిశ్రమల శాఖకు తిరిగొచ్చిన వైనం**

**రాయితీలకు రేవంత్ సర్కారు మంగళం?**

**కనీస ప్రోత్సాహకాలూ కల్పించలేని దుస్థితి**

రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్‌ఎంఈ)లకు సంబంధించిన కొత్త పాలసీని అమలు చేయకుండా ప్రభుత్వం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను డైలమాలోకి నెట్టింది. ఎంఎస్‌ఎంఈ-2024 పాలసీ మార్గదర్శకాల ఫైలును సచివాలయం నుంచి తిరుగు టపాలో మళ్లీ పరిశ్రమల శాఖకే చేరింది. గతంలో బీఆర్‌ఎస్ సర్కారు ప్రవేశపెట్టిన 'టీఎస్-ఐపాస్' చట్టంలోని అంశాలనే స్వల్ప మార్పులతో కొత్త ఎంఎస్‌ఎంఈ పాలసీలో చేర్చారు. ఇది అమల్లోకి రావాలంటే ప్రభుత్వం తగిన మార్గదర్శకాలతో కూడిన ఉత్తర్వులివ్వాలి. కానీ 8 నెలలు దాటినా కాలేదు.

**ఉద్దేశపూర్వక జాప్యమే?**

ఎంఎస్‌ఎంఈ పాలసీని అమలు చేస్తే పరిశ్రమలకు అనుమతులు, సబ్సిడీలు ఇవ్వాల్సి వస్తుంది. అందుకే ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆ పాలసీని జాప్యం చేస్తున్నట్టు కనిపిస్తున్నది. నిధుల కొరత వల్ల పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కల్పించే పరిస్థితి లేనందునే ఈ విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం.. రూ.3 లక్షల్లోపు పెట్టుబడితో చిన్నతరహా పరిశ్రమలు, వ్యాపారాలు పెట్టుకునేవారికి 'యువ వికాసం' పథకం కింద 60 నుంచి 80% వరకు రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. అలా ఆ పథకాన్ని కొంత కాలంపాటు అమలు చేసి ఎంఎస్‌ఎంఈ పాలసీని ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించబోతున్నదని, అందుకే మార్గదర్శకాల ఫైలులో పురోగతి లేదన్న ప్రచారం జరుగుతున్నది. కానీ యువ వికాసానికి, ఎంఎస్‌ఎంఈ పాలసీకి చాలా తేడా ఉన్నది. ప్రభుత్వం ఈ రెండింటికీ ముడిపెట్టి పారిశ్రామిక రాయితీల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని పలువురు విమర్శిస్తున్నారు.

**పడకేసిన పరిశ్రమల శాఖ**

దేశంలో ఏర్పాటయ్యే పరిశ్రమల్లో 95 శాతానికిపైగా రూ.10 కోట్లలోపు పెట్టుబడితో కూడిన ఎంఎస్‌ఎంఈలే. రాష్ట్రంలో ఇలాంటి పరిశ్రమల ఏర్పాటుకు టీజీఐఐసీతోపాటు పరిశ్రమల శాఖ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. భారీ పరిశ్రమలకు క్యాబినెట్ ద్వారా అనుమతులు మంజూరవుతాయి. కాగా, కొత్త ఎంఎస్‌ఎంఈ పాలసీకి మార్గదర్శకాలు వచ్చేదాకా ప్రస్తుత పాలసీనే కొనసాగించాల్సి ఉంటుంది. అయినప్పటికీ పాత పాలసీకి అనుగుణంగా అనుమతులు ఇవ్వడాన్ని పరిశ్రమల శాఖ అధికారులు నిలిపివేశారు. ప్రోత్సాహకాల్లో చేసిన మార్పులనే కారణంగా చూపుతున్నారు.

**దీంతో పరిశ్రమల శాఖకు పనిలేకుండా పోయింది.**

టీ-ఐడియా' పథకం కింద తయారీ సంస్థలకు మూలధన పెట్టుబడిలో కనీస రాయితీ 25%, గరిష్ఠ రాయితీ రూ.30 లక్షలు.

మహిళల యాజమాన్యంలోని ఎంఎస్‌ఎంఈలకు 20% అదనపు రాయితీ, గరిష్ఠ రాయితీ రూ.20 లక్షలు.

ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లు. 20% ఎంఎస్‌ఎంఈలకు కేటాయింపు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తీసుకునే బ్యాంక్ రుణాలకు ప్రభుత్వమే పూచీకత్తు.

'టీ-ప్రైడ్' పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు 50% రాయితీ. గరిష్ఠ రాయితీ పరిమితి కోటి రూపాయలకి పెంపు.

## ఆన్‌లైన్ ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్..

# ఈ చిట్కాలు పాటించాల్సిందే..!



ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాలు దేశంలో పొదుపును పెంచుకోవడానికి నమ్మదగిన మార్గంగా ఉంటుంది. ఎఫ్‌డీ ద్వారా ముందుగా నిర్ణయించిన వడ్డీ రేటుతో నిర్ణీత వ్యవధిలో సొమ్మును డిపాజిట్ చేస్తూ ఉంటూ ఉంటారు. ఎఫ్‌డీ చేయాలంటే కచ్చితంగా బ్యాంకుకు వెళ్లాలని అందరూ అనుకుంటూ ఉంటారు. అయితే ఆన్‌లైన్ ద్వారా ఎఫ్‌డీ ఖాతా తీసుకోవచ్చని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు సురక్షితమైన, అత్యంత ప్రభావవంతమైన పొదుపు ఎంపికల్లో ఒకటిగా పరిగణిస్తారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ మెచ్యూర్ అయిన తర్వాత కాంపౌండ్ వడ్డీతో పాటు అసలు మొత్తాన్ని ఇస్తారు. ఇంట్లో నుంచే ఆన్‌లైన్ ద్వారా సులభంగా ఖాతా తెరవచ్చని నిపుణుల చెబుతున్నారు. అయితే ఇలా ఖాతా తెరిచే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎఫ్‌డీ తెరవడానికి ముందు, వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో వడ్డీ రేట్ల గురించి తెలుసకోవాలి. ముఖ్యంగా మెచ్యూరిటీ సమయంపై దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. మీరు ఇప్పటికే కస్టమర్ అయితే మీ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వాలి. కొత్త వినియోగదారులు వ్యక్తిగత వివరాలను అందించడం ద్వారా, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి ఖాతాను సృష్టించుకోవాలి. బ్యాంక్ వెబ్‌సైట్ లేదా యాప్‌ని సందర్శించండి, మీ వివరాలు, డాక్యుమెంట్స్ సమర్పించి కొత్త ఖాతాను తెరవాలి. వీడియో ద్వారా కేవైసీ పూర్తి చేయాలి. లాగిన్ అయిన తర్వాత బ్యాంక్ డాష్‌బోర్డ్‌లో "ఫిక్స్‌డ్ డిపాజిట్" లేదా "డిజిటల్ ఎఫ్‌డీ" విభాగాన్ని గుర్తించాలి. మీరు తెరవాలనుకుంటున్న ఎఫ్‌డీ రకాన్ని బట్టి క్యుములేటివ్, నాన్-క్యుములేటివ్ లేదా పన్ను ఆదా వంటి ఎంపికలను ఎంచుకోవాలి. మీ ఆధార్ నంబర్, పాన్, నామినీ సమాచారం, మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న మొత్తం వంటి అవసరమైన వివరాలను నమోదు చేయాలి. మీ వివరాలను ధృవీకరించిన తర్వాత నెట్ బ్యాంకింగ్, యూపీఐ లేదా ఏదైనా ఇతర మద్దతు ఉన్న ఆన్‌లైన్ పద్ధతి ద్వారా చెల్లింపు చేయాలి. పూర్తయిన తర్వాత మీ ఎఫ్‌డీ అధికారికంగా బుక్ చేస్తారు. అయితే ఎఫ్‌డీ దరఖాస్తును పూర్తి చేసే ముందు నిబంధనలు, షరతులను సమీక్షించాలి. ముందస్తు ఉపసంహరణ జరిమానాలు, వడ్డీ చెల్లింపు ఫ్రీక్వెన్సీ, పునరుద్ధరణ ప్రత్యామ్నాయాలపై శ్రద్ధ వహించాలని నిపుణులు చెబుతున్నారు.